

సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌కు సతీవియోగం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్‌కు సతీవియోగం కలిగింది. ఆయన భార్య కిరణ్మయి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న కిరణ్మయిని గురువారం ఉదయం 6 గంటలకు 108 అంబులెన్స్‌లో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో ఆమె మృతి చెందారు. బాబు రిమాండ్ నిమిత్తం విధుల్లో ఉన్న ఆయన ఉన్నతాధికారుల అనుమతితో గురువారం నుంచి ఆకస్మిక సెలవుకు తీసుకున్న విషయం విదితమే. ఆయన సెలవుపై పలు వార్తలు వచ్చాయి. నిబంధనలకు విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగానే సెలవుపై వెళ్లారనే ఆరోపణలను ఖండిస్తూ కోస్తా ఆంధ్ర జైళ్ల ఉపశాఖాధికారి సైతం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట

మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవంలో హోం మంత్రి వనిత

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ దాదాపు రూ.8,480 కోట్ల వ్యయంతో 17 నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారని హోం శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పేర్కొన్నారు. శుక్రవారం విజయనగరంలో నూతనంగా వైద్య కళాశాలను సిఎం జగన్ ప్రారంభించారు. అనంతరం వర్చువల్ విధానంలో రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాలను ప్రారంభించారు. ఈ క్రమంలో స్థానిక నూతన ప్రభుత్వ వైద్య కళాశాల నుంచి హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎంపీ మార్గాని భరత్‌రామ్, ఎంఎల్‌ఎలు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, ఎపి గ్రేటర్ బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరంలో మరో ఐదు మెడికల్ కాలేజీలు, ఆ తర్వాత ఏడాది మిగతా ఏడు కాలేజీలలో అకడమిక్ తరగతులను జగనన్న ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో 2023-24లో ఐదు మెడికల్ కాలేజీల్లో అకడమిక్ తరగతులను ప్రారంభించనున్నారన్నారు. ప్రతి మెడికల్ కళాశాలను రూ.500 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. 8.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో టీచింగ్ హాస్పిటల్, 2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మెడికల్ కాలేజీ, 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హాస్టళ్లు, సిబ్బంది వసతి, క్రీడా ప్రాంగణాలు, అత్యాధునిక సాంకేతికతతో లాబొరేటరీలు, డిజిటల్ లైబ్రరీ, సీసీ టీవీల ఏర్పాటు చేశారన్నారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఏర్పాటయ్యాయన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన ఈ నాలుగేళ్లలో మరో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. మల్టీ/సూపర్ స్పెషాలిటీ ఆధునాతన వైద్యసేవలను ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఆదిశలో 500 బెడ్స్ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామన్నారు. చుట్టుపక్కల జిల్లా వారికి దీని ద్వారా వైద్య సేవలు అందుతాయన్నారు. ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న రాజమహేంద్రవరాన్ని విద్యా హబ్‌గా తీర్చిదిద్దే విధానంలో ఇక్కడ ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేశారన్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండేలా వేగంగా అడుగులు ముందుకు వేయడం పట్ల ఎంపీ భరత్ రామ్ హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఈ ఆసుపత్రి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు డాక్టర్ శ్రీనివాస్, మెడపాటి షర్మిలా రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ బి.సౌభాగ్యలక్ష్మి, ఇతర ప్రజా ప్రతినిధులు, బోధనా సుపత్రి వైద్యులు, మెడికో విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా వర్చువల్‌గా పాల్గొన్న మంత్రి వనిత తదితరులు

నేడు కొబ్బరి రైతుల రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కొబ్బరి రైతుల రాష్ట్ర సదస్సు శనివారం రాజమహేంద్రవరంలో ఉదయం పది గంటలకు గోకవరం బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవనంలో జరుగుతుందని, దీన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. కొబ్బరి రైతుల సమస్యలపై ఈ సదస్సులో చర్చిస్తామన్నారు. కొబ్బరి సాగయ్యే అన్ని జిల్లాల్లో నాఫెడ్, ఆయిల్ ఫెడ్ ద్వారా కొబ్బరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని, కొనుగోలు నిబంధనలు సవరించి రైతుల నుండి కొబ్బరికాయలు కొనుగోలు చేయాలన్నారు. కొబ్బరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఒక్కో కొబ్బరి కాయకు కనీస ధర రూ.15 ఇవ్వాలన్నారు. కొబ్బరి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ధర స్థిరీకరణ నిధి పథకాన్ని వర్తింపజేయాలన్నారు. విదేశీ కొబ్బరి ఉత్పత్తుల దిగుమతులను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిషేధించాలన్నారు. జిల్లాలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు కేరళ తరహాలో సహకార రంగంలో ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొబ్బరి రైతులను అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. ఎర్రనల్లి, తెల్లదోమ వంటి తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యానశాఖ ద్వారా కొబ్బరి రైతులకు సబ్సిడీ పథకాలు అందించాలని, ప్యాక్ హౌస్‌లు, ఇతర సబ్సిడీ బకాయిలు చెల్లించాలని, 90శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు ఆపాలని, ఉచిత విద్యుత్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలన్నారు. ప్రపంచ కొబ్బరి ఉత్పత్తిలో భారతదేశం 3వ స్థానంలో ఉందని, దేశంలో రాష్ట్రం 4వ స్థానంలో ఉందన్నారు. తెగుళ్లు, ధరలు హెచ్చుతగ్గుల కారణంగా ఏటా కొబ్బరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఎకరా కొబ్బరి సాగుకు సంవత్సరానికి రూ.40 వేలకు పైగా పెట్టుబడి అవుతుందన్నారు. అయినా మద్దతు ధర రాకపోవడంతో రైతులు అప్పులపాలవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో జరిగే సదస్సులో చర్చించి, భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. సమస్యలు పరిష్కారానికి కొబ్బరి రైతులందరూ సంఘటితం కావడమే పరిష్కారమన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే సైకిల్ యాత్ర

ప్రజాశక్తి - నిడదవోలు

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసమే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ సంగ్రామ యాత్రను నిర్వహిస్తున్నామని నాయకులు తెలిపారు. నిడదవోలు బాలుర జూనియర్ కళాశాల వద్ద ఈ యాత్రను ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు జువ్వల రాంబాబు జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.రాజా మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పాఠ్య పుస్తకాలు లేకుండా విద్యార్థులు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. తక్షణమే ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వాలన్నారు. నిలిపేసిన మిడ్డేమీల్స్‌ను పునరుద్దరించాలన్నారు. నిడదవోలులో మహిళా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, స్థానిక హై స్కూల్స్‌ను యాత్ర బృందం సందర్శించింది. స్థానికంగా జూనియర్ కాలేజీలో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయాలని తక్షణమే నాడు-నేడు నిధులు కేటాయించి ప్రభుత్వ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేయాలని కోరారు. డిగ్రీలో తీసుకొచ్చిన హానర్స్ డిగ్రీని రద్దు చేయాలన్నారు. ఈ విధానం వల్ల విద్యార్థులు చదువుకు దూరమవుతారన్నారు అలాగే నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి రాష్ట్రంలో అనేక స్కూల్స్‌ని మూయించేయడం తగదన్నారు. ఎల్‌కెజి నుంచి పీజీ వరకూ ఉచిత విద్యను అందిస్తామని సిఎం జగన్ చెబుతున్నారన్నారు. స్కూల్స్‌ని మూసేసి ఎలా విద్యను అందిస్తారని ప్రశ్నించారు. తరగతుల విలీనాన్ని నిలిపేయాలన్నారు. జిఒ 77ను రద్దుచేసి పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్ అందివ్వాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. సన్న బియ్యంతో అందించి విద్యార్థులు నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వై.భాస్కర్, ఎస్ఎఫ్ఐ నిడదవోలు మండల నాయకులు నాని, కోవిద, రాజు, సాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ నాయకులు ప్రసన్నకుమార్ మద్దతు తెలిపారు.



సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న జువ్వల రాంబాబు

రైల్వేల ప్రయివేటీకరణతో తీవ్ర నష్టం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రైల్వేల ప్రయివేటీకరణ దేశ ప్రజలకు తీవ్ర నష్టమని, రైల్వేల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పలువురు వక్తలు అన్నారు. రైల్వేల ప్రయివేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ముద్రించిన 'రైల్వేల ప్రయివేటీకరణ ఎవరికోసం' అనే పుస్తకాన్ని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ రాజమండ్రి బ్రాంచ్ నాయకులు విజయ్ కుమార్, శ్రీనివాసులురెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు లోవ, జిల్లా కోశాధికారి కెఎస్‌వి.రామ చంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్.మూర్తి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో అతిపెద్ద ప్రజా రవాణా రైల్వే అని అన్నారు. రైల్వేల ప్రయివేటీకరణ జరిగితే పేదలు ప్రయాణాలకు దూరమవుతారాన్నరు. దేశంలో అత్యధిక సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తున్న సంస్థ రైల్వే అన్నారు. ఇది ప్రభుత్వ రంగంలో ఉండటంవల్ల ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. రైల్వేలో సుమారు లక్ష ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల తరచూ జరుగుతున్న రైల్వే ప్రమాదాలకు ఉద్యోగులు భర్తీ చేయకపోవడమే కారణమన్నారు. మోడీ ప్రభుత్వం హయాంలో సుమారు 150 రైళ్లను రద్దు చేశారన్నారు. రైల్వేలు ప్రయివేటుపరం కాకుండా రైల్వే ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు, కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నేతలు, రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు



ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా

నేడు జిల్లాకు సిఎం రాక

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

సిఎం జగన్ నేడు జిల్లాకు రానున్నారు. నిడదవోలులో నిర్వహించే వైఎస్ఆర్ కాపునేస్తం రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ఆయన పాల్గొనున్నారు. సిఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త తలశిల రఘురాం పేర్కొన్నారు. శుక్రవారం సెయింట్ అంబ్రోస్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఏర్పాట్లను వారు పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు నిర్దేశించిన విధులు నిర్వర్తించే క్రమంలో సమన్వయం చేసుకోవాలని సూచించారు. సభా ప్రాంగణంలో వివిధ గ్యాలరీలను ఏర్పాటు చేశామన్నారు. సిఎం కార్యక్రమాల సలహాదారు, ఎంఎల్‌సి తలశిల రఘురాం మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏడు సార్లు జిల్లాలో సిఎం పర్యటనను విజయవంతం చేశామన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, తదితర ఏర్పాట్లను ముందస్తుగా చేసుకోవాలన్నారు. సిఎస్ అనంత శ్రీరాములు పలు సూచనలు చేశారు. ఎస్‌పి పి.జగదీష్, ఎంపీ మార్గాని భరత్, ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు, జెసి తేజ్ భరత్, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, నిడదవోలు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ తదితరులు వారి వెంట ఉన్నారు.

కొనసాగుతున్న టిడిపి నిరసన దీక్షలు

ప్రజాశక్తి - యంత్రాంగం

చంద్రబాబుకు ప్రజల మద్దతును కూడగట్టేందుకు టిడిపి అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో పలుచోట్ల 'బాబుతో నేను' కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజమహేంద్రవరం 42వ డివిజన్‌లో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరిగి కరపత్రాలు పంచారు. చంద్రబాబుపై జరుగుతున్న కుట్రలపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకిరామయ్య, నాయకులు ఎం.వెంకట్రాజు, సింహాద్రి కోటిలింగేశ్వరరావు, కెవి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **పెరవలిలో** మండలం కానూరులో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షా కార్యక్రమం టిడిపి సీనియర్ నాయకులు కుందుల వీర వెంకటసత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.మురళి, ఎన్.శ్రీనివాస్‌చక్రవర్తి, నగేష్, ఎ.వెంకటేశ్వరరావు, జి.హనుమంతురావు, ఎంపిటిసి సభ్యులు కోలా సీతయ్యనాయుడు, మాజీ సర్పంచ్ బి.వెంకటేశ్వరావు, టిడిపి సీనియర్ నాయకులు అనపర్తి వెంకటనారాయణ, ఎన్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **నిడదవోలు** : చంద్రబాబు రిమాండ్‌కు నిరసనగా సమిశ్రగూడెంలో మద్దుకూరి రామారావు అపార్ట్ మెంట్ వద్ద నిరాహారదీక్ష చేపట్టారు. టిడిపి నిడదవోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలన్నారు. ఈ దీక్షల్లో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ భూపతిరాజు రవివర్మ, టిడిపి మహిళా విభాగం నిడదవోలు నియోజకవర్గ అధ్యక్షులు నల్లూరి పుష్పవతి, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి బుగ్గే శివరామకృష్ణశాస్త్రి, టిడిపి మండల అధ్యక్షులు వెలగన సూర్యారావు, పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, ఉండ్రాజవరం మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, పెరవలి మండల అధ్యక్షులు అతికాల రామకృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు. **దేవరపల్లిలో** పట్టిన రిలే నిరాహార దీక్షకు మాజీ మంత్రి కెఎస్.జవహర్ పాల్గొని మద్దతు తెలిపారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జనసేన నాయకులు సువర్ణరాజు దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అనిల్ తదితరులు పాల్గొన్నారు. **సీతానగరంలో** టిడిపి రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణచౌదరి ఆధ్వర్యంలో సామూహిక రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. జివికె కన్వెన్షన్ హాల్ వద్ద నిర్వహించిన ఈ దీక్షల్లో జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి దంపతులు పాల్గొని సంఘీభావం తెలిపారు. నేను సైతం బాబు కోసం అంటూ పోస్టర్‌పై పలువురు సంతకాలు చేశారు. **తాళ్లపూడి** గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నిరాహారదీక్ష చేపట్టారు. చంద్రబాబు, లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక అక్రమ అరెస్టు చేయించారన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు నామ శ్రీరాములు, తెలుగు యువత అధ్యక్షులు నామ సురేంద్ర ఆధ్వర్యంలో నిరాహార దీక్ష జరిగింది. బహిరంగ ప్రదేశంలో నిరసన దీక్ష చేపట్టడంతో విషయం తెలుసుకున్న పోలీసులు వచ్చి శిబిరాన్ని తొలగించారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి - కడియం

మండలంలో దుళ్ల సచివాలయం -1 పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలు తెలుసుకుని, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పి బి.వినీత మాట్లాడారు. నెలాఖరు వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్, కాలెపు భాస్కరం, చెల్లారావు, నామాల సరోజిని, పంచాయతీ కార్యదర్శి విజయరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చాగల్లు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ చైర్మన్ మట్టా వీరస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ బి.రాంప్రసాద్ అధ్యక్షత వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలోనూ ప్రజలకున్న ఆరోగ్య సమస్యలపై సర్వే చేసి, షెడ్యూల్ ప్రకారం మెడికల్ క్యాంపులు నిర్వహించి మందులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు, చాగల్లు, బ్రాహ్మణగూడెం, కలవలపల్లి, మార్కొండపాడు పిహెచ్‌సిల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

అవాస్తవాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి జగదీష్ హెచ్చరించారు. గ్రేట్ ఆంధ్ర దినపత్రికలో సీనియర్ కౌన్సిల్, సుప్రీం కోర్ట్ జడ్జి సిద్ధార్థ్ లూథ్రాపై రాజమహేంద్రవరం పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైనట్టుగా ప్రచురించిన వార్త పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. లూథ్రాపై ఎలాంటి కేసు నమోదు చేయలేదన్నారు. ఇటువంటి తప్పుడు వార్తలు ప్రచురించడం సరికాదన్నారు. తప్పుడు వార్తలు ప్రచురించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయరాదన్నారు. ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచురించినా లేదా సోషల్ మీడియాలో ప్రచారం చేసినా చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు.

రైతులకు సబ్సిడీ పరికరాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

బొప్పాయి ఇతర పండ్ల తోటలు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం విత్తనాలు, డ్రిప్ పరికరాలు, ఇతర సబ్సిడీ పథకాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. దొమ్మేరులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కోరుకొండ సత్యనారాయణ రైతు సాగు చేస్తున్న బొప్పాయి తోటను పరిశీలించారు. బొప్పాయి సాగులో వస్తున్న సమస్యలను రైతును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ చాగల్లు షుగర్ ఫ్యాక్టరీ మూత పడిన తర్వాత రైతులు ఇతర పంటల వైపు మళ్లారన్నారు. బొప్పాయి వంటి ఉద్యాన పంటలను సాగు చేస్తున్నారన్నారు. నాణ్యమైన విత్తనాలు అందక నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యాన శాఖ శాస్త్రవేత్తల ద్వారా అనేక సాంకేతిక విషయాలు రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు, డ్రిప్ పరికరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

'అల్లర్లు సృష్టించేందుకు టిడిపి ప్రయత్నం'

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

చంద్రబాబు అరెస్టుతో అల్లర్లు సృష్టించేందుకు టిడిపి నాయకులు ప్రయత్నిస్తున్నారని వైసిపి లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి పివివిఎస్‌బి.రాజు అన్నారు. శుక్రవారం జాంపేటలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబుపై 8 అవినీతి ఆరోపణలు ఉన్నాయన్నారు. వీటిని న్యాయస్థానాల్లో నిరూపించుకొని సచ్చీలుడిగా జైలు నుంచి బయటపడాలన్నారు. చంద్రబాబు అరెస్టును టిడిపి, జనసేన నాయకులు రాజకీయం చేసి ప్రజలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఇది తగదన్నారు.

16న బిఎస్‌పి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

ప్రజాశక్తి - పెరవలి

దళిత ఉద్యోగుల పట్ల స్థానిక ఎంఎల్ఎ, వైసిపి నాయకులు అవలంబిస్తున్న నిరంకుశ వైఖరికి నిరసన 16న ఒక్కరోజు నిరాహార దీక్షను నిర్వహిస్తున్నామని బిఎస్‌పి నియోజకవర్గ కన్వీనర్ వెన్నపు సుధాకర్ తెలిపారు. శుక్రవారం నిడదవోలు బిఎస్‌పి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరవలి, ఉండ్రాజవరం, నిడదవోలు లో ఈ దీక్షలు జరుగుతాయన్నారు. దళితుల శ్మశానాలు ఆక్రమణలకు గురవుతున్నాయని, దళితుల పట్ల అధికారులు, వైసిపి నాయకులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. వారి వైఖరిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దష్టికి తీసుకెళ్తామని తెలిపారు. భారీగా తరలివచ్చి దీక్షలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

అంతరిక్షరంగంలో యువతకు అవకాశాలు


ప్రజాశక్తి - రాజానగరం

అంతరిక్షరంగంలో యువతకు మెండైన అవకాశాలున్నాయని, వాటిని అంది పుచ్చుకునేందుకు నైపుణ్యాల మెరుగుపరుచుకోవాలని ధృవ సిటిఒ అభయ్ ఏగూరు అన్నారు. గైట్ కళాశాల ప్రాంగణంలో సాంకేతిక విద్యా ఉత్సవం మేధ కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం, కష్టపడడం అలవాటు చేసుకోవాలన్నారు.కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కె.శశికిరణ్‌వర్మ మాట్లాడుతూ భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజినీర్స్ డేగా ప్రతి ఏటా జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువ పారిశ్రామిక వేత్తలు వంశీ, వినయ్, ప్రిన్సిపల్ డాక్టర్ పిఎంఎం.శర్మ, డాక్టర్ ఎంఎస్.బాబు, డాక్టర్. నవంబో, డైరెక్టర్ డాక్టర్ టివి. ప్రసాద్ మేధ ప్రతినిధులు పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని గంగంపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కసిరెడ్డి లోవరాజు శుక్రవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. లోవరాజుకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ వచ్చిన జగన్‌కు ప్రజలు నమ్మి అధికారాన్ని అప్పగించారన్నారు. ఆయన రాష్ట్రాన్ని 30 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లారన్నారు. అన్ని వర్గాల వారిని మోసం చేసి ప్రతిపక్షాల గొంతు సైతం నొక్కాలని అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ జగన్ రెడ్డి పాలన తొందరలోనే అంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాలూరి బోసుబాబు, సాలపు నలమహారాజు, రాయవరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఉత్సాహంగా అద్వికా టెక్ ఫెస్టివల్

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇంజినీరింగ్ విభాగంలో నిర్వహించిన అద్విక టెక్ ఫెస్ట్ ఉత్సాహంగా సాగింది. శుక్రవారం ఆయా కళాశాలల నుంచి హాజరైన విద్యార్థులు పేపర్, పోస్టర్ ప్రెజెంటేషన్స్, టెక్ క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, షార్ట్ ఫిల్మ్ మేకింగ్, ప్రెజెంటేషన్ ఆఫ్ ఐడియా విత్ వర్కింగ్ హైపోథిసిస్ డిబెట్ వంటి పోటీల్లో పాల్గొన్నారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ముగింపు సమావేశానికి విసి కె.పద్మరాజు, రిజిస్ట్రార్ జి.సుధాకర్, గౌరవ ఆచార్యులు కెవి.రావు, ఎస్‌విఎల్.నరసింహం, పి.రామకృష్ణ హాజరయ్యారు. తొలుత మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడారు. అద్విక కార్యక్రమం ద్వారా రెండు రోజులు పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ బృందాన్ని అభినందించారు. రిజిస్ట్రార్ జి.సుధాకర్ మాట్లాడుతూ ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన అద్విక 23 విజయవంతమైందన్నారు. 1,200 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ టెక్నాలజీ గౌరవ ఆచార్యులు పి.రామకృష్ణ, అనుబంధ ఆచార్యులు ఎస్‌విఎల్.నరసింహం, కెవి.రావు, తదితరులు మాట్లాడారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, కో-కన్వీనర్ బి.లక్ష్మి, అడ్వయిజరీ కమిటీ మెంబర్స్ పి.సురేష్‌వర్మ, వి.పెర్సిస్, ఎం.కమలకుమారి, బి.కెజియారాణి, డి.లతా తదితరులు పాల్గొన్నారు.



విశ్వేశ్వరయ్యకు నివాళులర్పిస్తున్న విసి పద్మరాజు తదితరులు

బాబు, పవన్ డ్రామాలు తెలియనవి కావు : ఎంపీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

చంద్రబాబు చేసిన 'స్కిల్' స్కామ్‌లో పవన్‌కళ్యాణ్ పాత్రపైనా పలు అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. పవన్ మాటలు వింటుంటే ప్రజలకే కాదు.. తమకూ అది నిజమే అనే అనుమానం వస్తుందన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. టిడిపి, జనసేన దొందూ దొందేనన్నారు. వారి మధ్య ఒక అవగాహన ఉందని తాము మొదట్నుంచీ చెబుతున్నామన్నారు. బిజెపితో సయోధ్య కుదుర్చమని పవన్‌కు చంద్రబాబు టాస్క్ ఇచ్చారని, అది ఫెయిల్ కావడంతో పొత్తు డ్రామా ప్రారంభించారన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ రాజకీయ డ్రామాలు బిజెపి అగ్రనేతలకు తెలియనదేమీ కాదన్నారు. అందుకే వీరిద్దరి నాటకాలు అక్కడ సాగలేదన్నారు. ఏ స్పెషల్ ప్యాకేజీ అందడం వల్ల పొత్తు కుదిరిందని ప్రశ్నించారు. లోకేష్‌పై నమ్మకం లేకనే దత్తపుత్రుడిని ముసుగు తీసి వచ్చేయమని చెప్పడంతో పవన్ కళ్యాణ్ 'పొత్తు' ప్రస్తావనను తీసుకొచ్చారన్నారు. పోరాటానికి సిద్ధం అనడం తప్ప పోరాడింది లేదన్నారు. ప్యాకేజీ కోసం వెంపర్లాడటం మాని పోరాటం చేస్తే మంచిదేనన్నారు.

నేరాలు ఘోరాలు

బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం : నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట మారుతి సెంటర్ వద్ద విద్యార్థులు బస్సు ఎక్కుతుండగా డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సును ముందుకు పోనివ్వడంతో నలుగురు విద్యార్థులు గాయపడ్డారు. స్థానిక సిద్ధార్థ జూనియర్ కళాశాల శతాబ్ది డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం బస్సు ఎక్కుతుండగా సగం మంది విద్యార్థులు ఎక్కేసరికి బస్సు డ్రైవర్ బస్సును సడన్‌గా ముందుకు పోనిచాడు. దీంతో నలుగురు విద్యార్థులు కింద పడిపోయి గాయపడ్డారు.

తప్పిపోయిన బాలుని అప్పగింత

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సామర్లకోట రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ఏడుస్తూ తిరుగుతున్న పదేళ్ల బాలుని అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు గుర్తించి వివరాలు తెలుసుకుని కుటుంబ సభ్యులకు అప్పగించారు. శుక్రవారం పెద్దాపురం పట్టణానికి చెందిన పదేళ్ల బాలుడు కోపగించి ఇంటిలో నుంచి బయటకు వచ్చి సామర్లకోట చేరుకున్నాడు. అతడు రైల్వే ఓవర్ బ్రిడ్జి పైకి వచ్చి ఏడుస్తూ కనిపించడంతో అతనిని ట్రాఫిక్ ఎస్ఐ గరగావు చేరదీశారు. ట్రాఫిక్ పోస్ట్ వద్దకు తీసుకువచ్చి అతని వివరాలు సేకరించారు. బాలుని కుటుంబికులకు సమాచారం అందించగా బాలుని సోదరి వచ్చి తీసుకు వెళ్లారు.

హత్య కేసులో వ్యక్తికి యావజ్జీవం

ప్రజాశక్తి - పెద్దాపురం

తనతో సహజీవనం చేస్తున్న మహిళను అనుమానంతో హత్య చేసిన మడివి వీరభద్రం అనే వ్యక్తికి శుక్రవారం పెద్దాపురం 7వ జిల్లా కోర్టు న్యాయమూర్తి నికిత ఆర్ ఓరా యావజ్జీవ కారాగార శిక్ష రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం వద్ద పోలవరం కాలువ పనుల్లో పని చేసేందుకు వచ్చిన వీరభద్రం, ఆదిలక్ష్మి సహజీవనం చేసేవారు. 2021లో ఆదిలక్ష్మి పీకపై కాలు వేసి ఊపిరాడకుండా తొక్కి పట్టి చంపి వేశాడు. పోలీసుల విచారణలో అతడిని దోషిగా గుర్తించారు.

సారా బట్టీలపై దాడులు

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామంలో శివారన నాటు సారా తయారు చేస్తున్న సమాచారంతో గండేపల్లి ఎస్ఐ వై.గణేష్ కుమార్ తన సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. ఈ దాడిలో సారా కాస్తున్న కేతా వీరబాబును అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి సారా స్వాధీనం చేసుకుని బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు ఎస్ఐ వై.గణేష్ కుమార్ తెలిపారు.

సారా విక్రేతలకు రిమాండ్

ప్రజాశక్తి-గోపాలపురం

నాటు సారా అమ్ముతున్న వ్యక్తులను అరెస్ట్ చేసి కొవ్వూరు కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపారు. సోమవారం ఎస్ఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 14న మండలంలోని బుచ్చియ్యపాలెంలో సారా అమ్ముతున్న ఇద్దరిని అరెస్టు చేసి, కొవ్వూరు కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదం కేసులో జైలు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

బైకును అతివేగంగా నిర్లక్షంగా నడిపి ఒక వ్యక్తి మృతికి కారణమైన కేసులో ముద్దాయికి కాకినాడ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ ఉషా లక్ష్మి 6 నెలల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా వేయించినట్లు సామర్లకోట సిఐ కె.దుర్గాప్రసాద్ చెప్పారు. 2021లో రోడ్డుపై నడిచి వెళుతున్న ఇంధన వీర వెంకట సత్యనారాయణను గుబ్బల అశోక్ బైకుపై వేగంగా వెళుతూ ఢీకొనడంతో సత్యనారాయణ మృతి చెందాడు.

18న జిల్లాస్థాయి పోలీస్ స్పందన

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

కాకినాడ జిల్లా పరిధిలో ప్రతి సోమవారం నిర్వహించే జిల్లాస్థాయి పోలీస్ స్పందన కార్యక్రమాన్నిఈ నెల 18వ తేదీ సోమవారం సామర్లకోట పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు పెద్దాపురం డిఎస్‌పి లతా కుమారి చెప్పారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఈ స్పందన కార్యక్రమంలో ఎస్‌పి సతీష్ కుమార్ పాల్గొని ప్రజల నుంచి సమస్యలపై వినతులను స్వీకరిస్తారన్నారు. ఈ స్పందన కార్యక్రమాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని డిఎస్‌పి తెలిపారు.

ఎస్ఆర్.పేటలో 'తోట' ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

కిర్లంపూడి మండలం సోమరాయణంపేటలో వైసిపి నాయకులు, మాజీ మంత్రి తోట నరసింహం తన అనుచరులతో కలిసి శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రాపేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నరసింహం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధిని వివరించారు. తాను ఎంఎల్‌ఎగా, మంత్రిగా, ఎంపీగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన తీరును వివరించారు. గవస్‌ఎ గఫూర్, అత్తులూరి సాయిబాబు, అయ్యన్న, బాబ్జి పాల్గొన్నారు.



సంచికను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ చంటిబాబు

ప్రజా సమస్యల దిక్సూచి ప్రజాశక్తి

ప్రజాశక్తి-జగ్గంపేట రూరల్, గండేపల్లి

ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక ప్రజాశక్తి అని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. శుక్రవారం ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను తన నివాసం వద్ద ఎంఎల్ఎ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ప్రచురించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత, ప్రజాశక్తి సిబ్బంది ఇస్సాక్, తణుకు రామచంద్ర, వీరభద్రరావు, వెంకటేష్ పాల్గొన్నారు.

చవితి మండపాలకు అనుమతులు ఉండాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే వినాయకుని చవితి ఉత్సవాలకు ఏర్పాటు చేసే మండపాలు, పందిళ్లకు ముందుగా అనుమతులు తీసుకోవాలని డిఎస్‌పి లతా కుమారి అన్నారు. శుక్రవారం డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలీసు, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అనుమతులు తప్పనిసరిగా ఉత్సవాలు నిర్వహించేవారు తీసుకోవాలన్నారు. పబ్లిక్ స్థలంలో త్సవాలు నిర్వహిస్తే ముందుగా స్థల యజమానుల అనుమతి తీసుకోవాలన్నారు. ఉత్సవ మండపాల వద్ద మతపరమైన, కుల పరమైన వివాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు ఇసుక, నీరు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్తు లైన్లను దృష్టిలో పెట్టుకుని నిమజ్జనం సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు లేని విధంగా విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం ఎప్పుడు జరిపేది ఎక్కడ జరిపేది, ఊరేగింపు రూటును ముందుగా తెలియజేయాలన్నారు. లౌడ్ స్పీకర్ల నియమ నిబంధనలు పాటించాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలలో క్రేన్లు, విద్యుత్తు తదితర ఏర్పాట్లు ఉంటాయన్నారు. ఈ ఏర్పాట్లు ఉన్న ప్రాంతాలలోనే నిమజ్జనాలు జరపాలన్నారు. సిఐ బి.సూరిఅప్పారావు, ఎస్ఐ వై.గణేష్ కుమార్ పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సామర్లకోటలో మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. రెండో రోజు బాలికలకు క్రీడా పోటీలను స్థానిక జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో పలు పాఠశాలల నుంచి 300 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, యోగా, క్రీడలను నిర్వహించారు. నియోజకవర్గ స్థాయి పోటీలకు విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంఈఓ శివరామకృష్ణ ఈ క్రీడా పోటీలను పర్యవేక్షించారు. క్రీడల విజేతలైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జి.మేడపాడు విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు బంగార్రాజు, ఎంఇఒ శివరామకృష్ణయ్య అభినందించారు. ఈ పోటీల నిర్వహణలో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని సేవలందించారు. క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీదేవి, వెంకటేశ్వర్ వ్యవహరించారు. ఈ పోటీలకు సెలక్షన్ కమిటీ మెంబర్స్‌గా వ్యాయామ ఉపాధ్యాయులు యార్లగడ్డ బంగార్రాజు, తాళ్లూరి వైకుంఠం, వెంకటేశ్వర్లు, జయలక్ష్మి, అరుణ, వీరబాబు, గోవింద్, ఇబ్రహీం, సునైనా, శ్రీదేవి, సత్యగౌరి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మీనా మాధురి పాల్గొన్నారు.

అధికారుల వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తన భూమిలో గోడను నిర్మించుకుంటే అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని గొడారిగుంటకు చెందిన వైసిపి కార్యకర్త రాజనాల విజయసారథి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తొలుత గోడ కట్టుకోవడానికి అనుమతి ఇచ్చారని, తరువాత పైనుంచి ఆపమన్నారని అడిగిన డబ్బులు ఇస్తే మీ పనులు చేసుకోవచ్చని టౌన్ ప్లానింగ్ అధికారులు కోరడంతో డబ్బులు ఇవ్వలేనందుకు పనులు ఆపేసారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపిలో ఉంటూ కూడా తన భూమిని కాపాడుకోలేకపోతున్నానని వాపోయారు. తన దగ్గర ఉన్న పత్రాలు ఆధారం తన భూమి తనకు అప్పగించి న్యాయం చేయాలని కోరారు. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారులను వివరణ కోరగా విజయ సారథి చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు.

స్కూల్ గేమ్స్ క్రీడలు, పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి -కరప

కరప నక్కా సూర్యనారాయణమూర్తి హైస్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు, ఎంపిక నిర్వహించినట్లు ఇన్‌చార్జి హెచ్‌ఎం బి.స్వర్ణ రాణి తెలిపారు. శుక్రవారం హైస్కూల్ గ్రౌండ్‌లో క్రీడాకారుల ఎంపికలను, క్రీడలను ప్రారంభోత్సవానికి జెడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి శ్రీలక్ష్మి, సర్పంచ్ ఎస్.ఆశాజ్యోతి, ఎంఇఒ పి.సత్యనారాయణ ప్రారంబించారు. అండర్ 14, బాలుర కబడ్డీఈ విభాగంలో కరప హైస్కూల్ విద్యార్థులు ప్రథమస్థానం, హెచ్‌జె ఎపి కరప ద్వితీయ స్థానం సాధించారు. వాలీబాల్, రైఫిల్ షూటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీలామనోహర్, శ్రీనివాసరావు, నాగు, చాందిని శిరీష, ప్రసాద్, సువర్చలాదేవి, లక్ష్మి, కుమారి, సువాసని, రాజారమేష్ పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న జడ్పిటిసి వై సుబ్బారావు

పుస్తక పఠనంతో సమాజంపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

చిన్ననాటి నుండి పుస్తక పఠనం ద్వారా సమాజం పట్ల అవగాహన పెరుగుతుందని కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపల్ కె.రమేష్ అన్నారు. స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల హెచ్ఒడి పి.శ్రీశైలశాస్త్రి అధ్యక్షతన జరిగిన నిశాంత్ ఇంజమ్ రచించిన 'ద బెస్ట్ పాజిబుల్ ఎక్స్‌పీరియన్సెస్' పుస్తకావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. న్యూ యరా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఇంజమ్ వెంకట రమణారావు మాట్లాడుతూ చిన్ననాటి నుండి పిల్లలను పుస్తక పఠనంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. పి.శ్రీశైలశాస్త్రి మాట్లాడుతూ పుస్తక పఠనంతో సామాజిక విజ్ఞానం పెంపొందుతుందన్నారు. తాను చదివిన పుస్తకాల్లో ఈ పుస్తకం తనను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. ఈ సభలో శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల డైరెక్టర్ సిహెచ్.విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపల్ ఎంవివిఎస్.మూర్తి ప్రసంగించారు.

ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేడపాటి శ్రీనివాసరెడ్డిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఇంజనీర్స్ డే సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇంజినీరింగ్ విద్యారంగంలో రెండున్నర దశాబ్దాలుగా వివిధ హోదాల్లో పని చేసి ప్రస్తుతం ఆదిత్య విద్యాసంస్థల క్యాంపస్ డైరెక్టర్‌గా, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా విశేష సేవలందిస్తున్నట్టు ఆయనను అభినందించారు.

నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని మర్లావ, కాండ్రకోట, తూర్పుపాకలు, సిరివాడలో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన పింఛన్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, పళ్ల గంగారావు, గవరసాన రాజశేఖర్, గంటా రామస్వామి, జోకా నానాజీ, కాండ్రకోట సర్పంచ్ మాకిరెడ్డి శ్రీనివాస్, పడాల వీరరాఘవులు, తూర్పుపాకలు పంచాయతీ కార్యదర్శి ఎస్.ధర్మరాజు పాల్గొన్నారు.

యానాం వార్తలు

పుదుచ్చేరి మంత్రితో ఎంఎల్ఎ అశోక్ భేటీ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రజా పనుల శాఖ, మత్స్యశాఖ మంత్రి కె.లక్ష్మీనారాయణన్‌తో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుక్రవారం మంత్రి కార్యాలయంలో భేటీ అయ్యారు. ఎంఎల్ఎ అశోక్ మాట్లాడుతూ యానాం నియోజకవర్గానికి సంబంధించి ఒఎన్‌జిసి సంస్థ ద్వారా మత్స్యకారులకు రావలసిన వేట నష్టపరిహారంపై చర్చించినట్లు తెలిపారు. మత్స్యకారులకు వేట నష్టపరిహారం అందకుండా ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన మత్స్యకారుల బ్యాంక్ ఖాతాలో సొమ్ము జమ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రీజినల్ కమిటీ ద్వారా దర్యాప్తు చేసి అతి త్వరలో పరిహారం అందేలా చేస్తానన్నారు. కొంతమంది దళారులు కల్యాణ మండపాలకి, సంఘాలకు అంటూ డబ్బు వసూలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వారికి సహకరించకూడదని మత్స్యకారులకు సూచించారు.

మున్సిపల్ ఉద్యోగుల బకాయి వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి - యానాం

మున్సిపల్ ఉద్యోగులకు ఆరు నెలలుగా వేతనాల లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు ప్రత్యేక ప్యాకేజ్ కేటాయించి బకాయి వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని శుక్రవారం సాయంత్రం మున్సిపల్ సిబ్బంది ఆందోళన చేపట్టారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సాయంత్రం 4-45 నుంచి 5-45 వరకు విధులకు పర్మిషన్ పొంది గంటసేపు వేతనాల కోసం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా యానాం బ్లాక్ కాంగ్రెస్ ప్రతినిధి మల్లాడి సత్తిబాబు సిబ్బందికి సంఘీభావం తెలిపారు. తక్షణమే సిబ్బందికి వేతనాలు అందించే విధంగా ఈ నెల 20న జరగబోయే అసెంబ్లీలో ముఖ్యమంత్రి రంగసామి నిర్ణయం తీసుకుని ప్రత్యేక ప్యాకేజీ విడుదల చేసి ఆరు నెలల బకాయి వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సంఘం ప్రతినిధి చెల్లి గోపి మాట్లాడుతూ ప్రతినెలా వేతనాలు అందించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

మంగారత్నంకు ఘన సత్కారం

ప్రజాశక్తి - యానాం

యానాం శారదా విద్యానికేతన్ ప్రభుత్వ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయురాలు కోడి మంగారత్నంను శారదా విద్యానికేతన్ సొసైటీ ప్రతినిధులు, తదితరులు ఆ పాఠశాలలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2022-23 సంవత్సరానికి సంబంధించి ఉత్తమ ఉపాధ్యాయరాలుగా సొసైటీ ఎంపిక చేసినట్టు హెచ్.ఎం. చిక్కాల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు రూ.10 వేల నగదు, ప్రశంశాపత్రం అందించి ఘనంగా సత్కరించారు. సెక్రటరీ కాపగంటి మాశంకర్, పిఇటి చింతా వెంకన్న పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-గండేపల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలో భాగంగా 16వ విడత ప్రజా వేదిక శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ వెంకట రామన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీ అడపా వెంకటలక్ష్మి, ఎంపిపి దొరబాబు ముఖ్యఅతిథిగా హాజరుకాగా, మండలంలోని 16 గ్రామాల్లో ఏప్రిల్ ఒకటో తేదీ 2022 నుంచి 31 మార్చి 2023 వరకు జరిగిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం ఈ నెల ఒకటో తేదీ నుండి 14వ తేదీ వరకు ఆయా గ్రామాల గ్రామపంచాయతీలలో పర్యటించి తీసుకున్న వివరాలపై 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.భాను ప్రకాష్, రాజేష్, జ్యోతి, ఎపిఒ గంగాభవాని, ఇసి రమేష్, అప్పారావు, పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 108/2023

Between:

Palakurthi Ragini, W/o. Satya Chandra Sekhara Rao, Hindu, aged 65 years, R/o. D.No. 79-17-13/A, Tilak Road, Raja Veedhi, NE-1, Roop Vihar, Rajahmundry, E.G.Dist., ...*Plaintiff*

AND

Chevuri Rajyalakshmi, W/o. Satyanarayana, Hindu, aged 53 years, Property Holder, D.No. 1-142, Ramalayam Street, Gadala, Korukonda Mandal, E.G.Dist.,

...*Defendant*

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 25-9-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.వి.కె.రమేష్

డి.వాణీ రమేష్

రాజమండ్రి 13-9-23

అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి పిఠాపురం వారి కోర్టులో

A.S. No. 13/2023

Between:

గొంతిన చక్రరావు ...అప్పిలెంట్

మరియు

బూసాల దుర్గాదేవి అండ్ అదర్స్ ...రెస్పాండెంట్స్

రెస్పాండెంట్ నెం. 1 : **బూసాల దుర్గాదేవి,** W/o. (లేటు) పరమేశ్వరరావు @ చిన్న, హిందూ, వయస్సు 31 సం॥లు, గృహిణి, బెండపూడి గ్రామం, తొండంగి మండలం, కాకినాడ జిల్లా.

రెస్పాండెంట్ నెం. 2 : **బూసాల గాయత్రి సుజాత,** D/o. (లేటు) పరమేశ్వరరావు @ చిన్న, హిందూ, వయస్సు 13 సం॥లు, విద్యార్థి, బెండపూడి గ్రామం, తొండంగి మండలం, కాకినాడ జిల్లా.

రెస్పాండెంట్ నెం. 3 : **బూసాల రోహిన సుజాత,** D/o. (లేటు) పరమేశ్వరరావు @ చిన్న, హిందూ, వయస్సు 13 సం॥లు, విద్యార్థి, బెండపూడి గ్రామం, తొండంగి మండలం, కాకినాడ జిల్లా.

(2, 3 రెస్పాండెంట్లు మైనర్లు అయినందున వారి తల్లి 1వ రెస్పాండెంట్ వారి తరపున వాదించుటకు)

నోటీసు

పై నెంబరు గల అప్పీలులో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయునందున పై నెంబరు గల అప్పీలు **ది. 22-09-2023వ తేదీన** వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారా గానీ కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీచేయబడిన నోటీసు)

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్

పిఠాపురం. ది.15-9-2023 డో.నెం. 4-2-133, కుచివారి వీధి, పిఠాపురం. సెల్: 9848006149

మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి పిఠాపురం వారి కోర్టులో

I.A. 165/2023 in A.S. 13/2023

Between:

గొంతిన చక్రరావు ...పిటీషనర్ / అప్పిలెంట్

మరియు

బూసాల దుర్గాదేవి అండ్ అదర్స్ ...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

రెస్పాండెంట్ నెం. 1 : **బూసాల దుర్గాదేవి,** W/o. (లేటు) పరమేశ్వరరావు @ చిన్న, హిందూ, వయస్సు 31 సం॥లు, గృహిణి, బెండపూడి గ్రామం, తొండంగి మండలం, కాకినాడ జిల్లా.

రెస్పాండెంట్ నెం. 2 : **బూసాల గాయత్రి సుజాత,** D/o. (లేటు) పరమేశ్వరరావు @ చిన్న, హిందూ, వయస్సు 13 సం॥లు, విద్యార్థి, బెండపూడి గ్రామం, తొండంగి మండలం, కాకినాడ జిల్లా.

రెస్పాండెంట్ నెం. 3 : **బూసాల రోహిన సుజాత,** D/o. (లేటు) పరమేశ్వరరావు @ చిన్న, హిందూ, వయస్సు 13 సం॥లు, విద్యార్థి, బెండపూడి గ్రామం, తొండంగి మండలం, కాకినాడ జిల్లా.

(2, 3 రెస్పాండెంట్లు మైనర్లు అయినందున వారి తల్లి 1వ రెస్పాండెంట్ వారి తరపున వాదించుటకు)

నోటీసు

పై నెంబరు గల అప్పీలులో పిటీషనర్ / అప్పిలెంట్ మీ మీద దాఖలు చేసుకున్న పిటీషన్‌లో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయునందున పై నెంబరు గల పిటీషన్ **ది. 22-09-2023వ తేదీన** వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారా గానీ కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీచేయబడిన నోటీసు)

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్

పిఠాపురం. ది.15-9-2023 డో.నెం. 4-2-133, కుచివారి వీధి, పిఠాపురం. సెల్: 9848006149

'జగనన్న ఆరోగ్య సురక్ష' సర్వే ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ సర్వే ప్రక్రియ ప్రారంభమైంది.మలికిపురం మండల పరిధిలోని మేడిచర్లపాలెంలో వాలంటీర్ల సర్వే విది విధానాల ను ఆరోగ్య స్థితిగతుల నమోదు వివరాలను, యాప్ లో అప్లోడింగ్ విధానాన్ని క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్లా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15 నుంచి అక్టోబర్ నెలాఖరు వరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగపరుచు కుని ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలు తమ యొక్క ఆరోగ్య స్థితిగతులను వాలంటీర్లకు వివరించి ప్రభుత్వం ద్వారా ఏర్పా టు చేయబడిన ఉచిత వైద్య శిబిరాలలో వైద్య చికిత్సలు పొంది ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపా లన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఈనెల 30వ తేదీ నుండి అక్టోబర్ నెలాఖరు వరకు వైద్య శిబిరాలు నిర్వహించే తేదీలను స్థలాలను ప్రభుత్వ సిబ్బంది ముందుగా తెలియజేస్తారని ఆయాతేదీలలో వైద్య శిబిరాలను ఆశ్రయించి చికిత్సలు పొందాలని అదేవిధంగా మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఆరోగ్యశ్రీ ద్వారా కూడా చికిత్స అందించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేపట్టిందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాలలో పలు రకాల వైద్య నిపుణులు హాజరయ్యి మెరుగైన చికిత్సలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమాలలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఓజోన్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ప్రపంచం ఓజోన్ డే సందర్భంగా కాతేరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.అనిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా సైన్స్ సమన్వయ కర్త కె.సతీష్‌బాబు పాల్గొన్నారు. పర్యావరణ హిత వస్తువులు వాడకం పెంచాలని, దాని దిశగా విద్యార్థులు ఆలోచించాలన్నారు. ఈ మేరకు నూతన ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, రంజని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. అలాగే లాలాచెరువు మున్సిపల్ హై స్కూల్లో శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం ఎ.మల్లేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోనూ జిల్లా సైన్స్ సమన్వయ కర్త కె.సతీష్‌బాబు పాల్గొని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, దుర్గా ప్రసాద్, వెంకటేశ్వరరావు, రవిశంకర్ పాల్గొన్నారు.

గోకవరంలో పౌష్టికాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి- గోకవరం

గోకవరంలో కోరుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి సుంకర శ్రీవల్లి, జడ్‌పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో జగనన్న ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎసిడిపిఒ లక్ష్మి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించారు. ఈ పౌష్టికాహార మసోత్సవాలు ప్రతిఏడూ సెప్టెంబర్ 1నుంచి 30వరకూ జరుగుతా యన్నారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు సుంకర వీరబాబు, నరాలశెట్టి నరసయ్య, తోలేటి రాంప్రసాద్, బత్తులు నానాజీ, ఎంపీటీసీ తోలేటి రమ్యశ్రీ, ఐసిడి ఎస్ సూపర్‌వైజర్ పి.ఇందిరారాణి, అంగన్‌వాడీలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

నల్సా ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నల్సా "అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయ సేవల పథకం, 2015" ద్వారా ఉచిత వైద్య సేవల శిబిరాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. శుక్రవారం జాతీయ హరిత ట్రిబ్యునల్ వారి ఆదేశానుసారం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత పట్టణంలోని పలు రీసైక్లింగ్ కేంద్రాలను సందర్శించారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతా అవసరాలపై ఆరా తీశారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐఇసి స్పెషలిస్ట్ జెఎస్ఆర్.అన్నమయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పిఎల్.గణపతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

శనివారం జరిగే ముఖ్యమంత్రి నిడదవోలు పర్యటనను విజయవంతం చేసేలా ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలకు హోంమంత్రి తానేటి వనిత దిశా నిర్దేశం చేశారు. సిఎం పర్యటన నేపథ్యం లో శుక్రవారం హోం మంత్రి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, నాయకులతో సమీక్ష నిర్వహించారు. నాయకులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి నిడదవోలు పర్యటనను విజయవంతం చేయడానికి అందరూ సమిష్టిగా పనిచేయాలన్నారు.

ఉండ్రాజవరం: సిఎం జగన్ నిడదవోలు లో శనివారం నిర్వహించే పర్యటనను విజయవంతం చేయాలని ఉండ్రాజవరం ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి మండల ప్రజలను కోరారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ నాలుగోవిడత కాపు నేస్తం పథకాన్ని లబ్ధిదారులకు అందించేందుకు ముఖ్యమంత్రి నిడదవోలు వస్తున్నారన్నారు.

పెరవలి: మండలం ఖండవల్లి గ్రామ సచివాలయం లో శుక్రవారం ఎంపిపి కార్చెర్ల సీతారామ ప్రసాద్ ఎంపీడీఓ డి. దామోదరరావు, అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు నిడదవోలు పట్టణంలో లో సిఎం జగన్ చేతుల మీదుగా ప్రారంభిస్తున్న కాపు నేస్తం కార్యక్రమం విజయవంతం చేయాలని గ్రామస్థాయి అధికారులు గ్రామ వాలంటీర్స్ ముఖ్య పార్టీ నాయకులతో సమావేశంలో చర్చించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవి, కంద వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ఏ. లక్ష్మీనారాయణ నాయకులు గ్రామ వాలంటీర్స్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు : నిడదవోలులో సిఎం జగన్ పర్యటనకు మండలం నుంచి 30 బస్సులు ఏర్పాటు చేశామని ఎంపిడిఒ బొలిశెటి రాంప్రసాద్ తెలిపారు. కాపు నేస్తం కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా 786 కాపు నేస్తం లబ్ధిదారులను ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. వారిని తరలించేందుకు ప్రజలకు సౌకర్యార్థం 30 బస్సులు ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ తెలిపారు.

నిడదవోలు : నేడు నిడదవోలుకు సిఎం జగన్ రానున్నారు. వైసిపి కాపునేస్తం నిధులను ఆయన ఇక్కడ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. శనివారం ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి నిడదవోలు చేరుకుంటారు. అక్కడ సెయింట్ ఆంబ్రోస్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు, అనంతరం వైఎస్ఆర్ కాపునేస్తం నిధులు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. అనంతరం మధ్యాహ్నం తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు

ఓటుతో ప్రజలే తీర్పునిస్తారు : చందన

ప్రజాశక్తి రాజమహేంద్రవరం రూరల్

రాబోయే రోజుల్లో ఓటుతో ప్రజలే తీర్పునిస్తారని వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. వైసిపి రాజమహేంద్రవరం రూరల్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు రిమాండ్ నేపథ్యంలో వారం రోజులుగా రాష్ట్రంలో అందరి చూపు రాజమహేంద్రవరంవైపే ఉందన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని, చట్టం తనపని తాను చేసుకుపోతుందన్నారు. ప్రజలకు మంచి చేసేది తమ ప్రభుత్వమేనన్నారు. ఈ సమావేశంలో చందనతో పాటు వైసిపి రాష్ట్ర కార్యదర్శి మింది నాగేంద్ర, జెసిఎస్ కన్వీనర్స్ తాడాల చక్రవర్తి, విష్ణుమూర్తి, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

'తరపట్ల'కు పలువురి అభినందన

ప్రజాశక్తి - రాజానగరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికార భాషా సంఘం నుంచి గిడుగు భాషా సేవాపురస్కారం అందుకున్న నన్నయ యూనివర్శిటీ తెలుగు విభాగం ప్రొఫెసర్ తరపట్ల సత్యనారాయణకు పలువురు అభినందన తెలిపారు. శుక్రవారం నన్నయ్య విశ్వవిద్యాలయ ఆచార్యుల బందం ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపికను అందించి అభినందనలు తెలిపారు. తెలుగు భాష అభివృద్ధికి చేస్తున్న కృషికి ఆయనకు ఈ అవార్డు దక్కింది

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 9వ తరగతి చదువుతున్న ఎన్.రేవతి దివ్యభాను రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైంది. కాకినాడలో జరిగిన అండర్-17 హాకీ పోటీల్లో రేవతి విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఆ పాఠశాల్లో శుక్రవారం జరిగిన అభినందన సభలో రేవతిని జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో విద్యార్థిని రాణించి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. హాకీ శిక్షణ ఇచ్చిన పీడీ డి.సరస్వతి, పిఇటి విజయభాస్కర్ ని అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎల్.రాణి, పీడీ గొలకోటి ఫణీంద్ర కుమార్ ఉపాధ్యాయులు ఉన్నారు.

కబడ్డీలో చెముడులంక విద్యార్థుల ప్రతిభ

ఆలమూరు నియోజకవర్గ స్థాయిలో కొత్తపేట నందు జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ క్రీడల్లో భాగంగా మండలంలోని చెముడులంక శ్రీసత్య విద్యానికేతన్ విద్యార్థులు బోనగిరి వరప్రసాద్, భీమాల దుర్గాప్రసాద్ ప్రతిభ కనబరిచారు. దీంతో వారు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

ఘనంగా విశ్వేశ్వరయ్య జయంతి

ప్రజాశక్తి-మండపేట

స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్ల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముత్యాల మాణిక్యంబ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సజనాత్మకమైన వత్తి నైపుణ్యాలతో పరిమితమైన వనరులతోనే నాణ్యమైన పనులు నిర్వహించి విశ్వేశ్వరయ్య సర్ ఆర్థర్ కాటన్‌ల వలే ప్రజల మదిలో చిరకాలం నిలిచిపోయిన విశ్వేశ్వరయ్య ప్రతి ఇంజనీర్‌కు స్ఫూర్తిప్రదాత అని ఉపాధ్యాయులు అన్నారు.

In the Court of the Principal District Judge, East Godavari at Rajamahendravaram

TENDER NOTICE

Dried out trees in seven numbers are going to be placed in public auction in the premises of Principal District Judges Bungalow, Vidyanagar, Rajamahendravaram on 28-09-2023 at 10.00 a.m., mentioned in detailed below.

Sl.No.	Description of the item	Quantity
1	Dried out Teak trees	5
2	Dried out Dhiresanam trees	2

Note:

1. The auction procedure will be commenced at sharp 10.00 a.m. on 28-09-2023 at Principal District Judge's Bungalow. The intended participants can verify the trees from 9.30 a.m. on the same day before conducting auction.
2. The auction purchasers has to cut the trees at his own expenses including transport charges and to submit PAN number and Aadhar Number at the premises of the Auction.
3. The Auction purchaser has to pay the amount in time to enable this court to remit the same to the Government account.
4. All the rights are reserved with the Hon'ble Principal District Judge, Rajamahendravaram regarding auction procedure in all aspects.

Sd/- **PRINCIPAL DISTRICT JUDGE**